క్లుప్తంగా

సన్మానం



సన్మానిస్తున్న బాల్యమిత్రులు

హుజూరాబాద్: టీపీటీఎఫ్ హన్మకొండ జిల్లా అధ్యక్షుడిగా బత్తిని శ్రీరామాంజనేయుల, ఉమ్మడి వరంగల్ జిల్లా ఓపెన్ స్కూల్ కో ఆర్డినేటర్ గా అనగోని సదానందంగౌడ్ నియామకమయ్యారు. ఆదివారం బాల్య మిత్రులు వీరిని శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో బాల్య మిత్రులు చింత శ్రీనివాస్ గౌడ్, దేవరకొండ సంతోష్, పరాకుశం కిరణ్ కుమార్, విజిగిరి సమ్మయ్య, చింతల రమేష్, ఎండీ. చాంద్, భూసారపు వెంకటేశ్వర్లు, నల్ల సురేందర్, మంచికట్ల సమ్మయ్య తదితరులు ఉన్నారు.

నగదు అందజేత



నగదు అందిస్తున్న రవీందర్

చిగురుమామిడి: మండలంలోని బొమ్మనపల్లి గ్రామానికి చెందిన మామిడి రాజయ్య ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందాడు. ఆయన కుటుంబానికి ఆదివారం ఆదర్శ పురుషుల పొదుపు సంఘం నుంచి ఇన్సూరెన్స్ కింద మంజూరైన రూ.82,541 సంఘం ఆవరణ ఎదుట సైదాపూర్ పొదుపు సమితి అధ్యక్షుడు పైడిపెల్లి రవీందర్ మృతుని భార్య రాజేశ్వరికి అందించారు. ప్రతి ఒక్కరు పొదుపుతో పాటు బీమా చేయించుకుంటే కుటుంబానికి భరోసాగా ఉంటుందని రవీందర్ తెలిపారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు మడమడకల రాజిరెడ్డి, ఉపాధ్యక్షుడు మ్యాదర స్వామి, పాలకవర్గ సభ్యులు వేమసాని వేణు, మామిడి వెంకటయ్య, కత్తుల శ్రీనివాస్, కీసర రాజ్‌కుమార్, ఓదెలు, మామిడి లక్ష్మణ్, సమితి గణకుడు పెండెల గురువయ్య ఉన్నారు.

షాదీఖాన పునఃనిర్మాణానికి కృషి చేయాలి



మాట్లాడుతున్న ముజాహిద్ హుస్సేన్

హుజూరాబాద్: షాదీఖాన పునఃనిర్మాణానికి ప్రభుత్వం కృషి చేయాలని డివిజన్ మసీద్ ఈద్గా ఖబ్రస్తాన్ మేనేజ్‌మెంట్ కమిటీ అధ్యక్షుడు మహ్మద్ ముజాహిద్ హుస్సేన్ కోరారు. ఆదివారం పట్టణంలోని మసీద్ ఆవరణలో మాట్లాడారు. హుజూరాబాద్ పట్టణ, మండలంలోని ఆయా గ్రామాల్లోని నిరుపేద ముస్లింలను దృష్టిలో ఉంచుకొని షాదీఖాన, జమ్మికుంట మండలం విలాసాగర్‌లో ఖబ్రస్తాన్ చుట్టూ ప్రహరీ నిర్మాణానికి నిధులు విడుదల చేయాలని మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కోరారు.

టీషర్టులు పంపిణీ



టీషర్టులు అందజేస్తున్న నాయకులు

శంకరపట్నం: సీఎం కప్ జిల్లా క్రీడాపోటీలకు ఎంపికైన క్రీడాకారులకు కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకుడు ఇషామొద్దీన్ ఆదివారం టీషర్టులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బస్వయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు సదానందం, సీనియర్ క్రీడాకారులు గాజుల శ్రీనివాస్, రవి, సంపత్, నాయకులు తిరుపతి, చాంద్, షారుక్, వీరస్వామి పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేత



వినతిపత్రం ఇస్తున్న ప్రశాంత్

వీణవంక: మండలంలోని లస్మక్కపల్లి గ్రామ అభివృద్ధిపై కాంగ్రెస్ పార్టీ నాయకుడు మద్దుల ప్రశాంత్ ఆధ్వర్యంలో హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్‌కు హుజూరాబాద్‌లో ఆదివారం వినతిపత్రం అందించారు. గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని, సీసీరోడ్లు, డ్రైయినేజీ సమస్య ఉందని పనులకు నిధులు కేటాయించేలా కృషి చేయాలని కోరామన్నారు. త్వరలో ప్రభుత్వం నిధులు కేటాయించేలా కృస్తానని ప్రణవ్ హామీ ఇచ్చారని ప్రశాంత్ తెలిపారు. యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడిగా పోతరవేన సతీశ్ ఇటీవల ఎన్నికకాగా ఆయనను ప్రణవ్ సన్మానించారు.

ఎప్పుడు ఏం జరుగుతుందో..

- మూల మలుపులతో వాహనదారుల పరేషాన్
- హెచ్చరిక, సూచిక బోర్డులు లేకపోవడంతో ప్రమాదాలు
- మద్యం సేవించడం, అతివేగం కూడా ప్రమాదాలకు కారణం
- రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలంటున్న వాహనదారులు



కొండాపూర్-సుందరగిరి గ్రామాల మధ్య ప్రమాదకరంగా మూలమలుపు

చిగురుమామిడి: మండలంలోని ఆయా గ్రామాలకు వెళ్లే ప్రధాన రోడ్ల మధ్యలో అక్కడక్కడా ప్రమాదకరమైన మూలమలుపులున్నాయి. వీటితో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. హుస్నాబాద్ నుంచి కరీంనగర్ వెళ్లే రహదారి వెంట కొండాపూర్, సుందరగిరి, చిగురుమామిడి, సీతారాంపూర్, చిన్నములకనూర్ గ్రామాల మధ్య రెండు నుంచి మూడు మలుపులున్నాయి. గతంలో ఈ గ్రామాల మధ్య చాలా ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. కొండాపూర్, సుందరగిరి, చిగురుమామిడి, సీతారాంపూర్, చిన్నముల్కనూర్ గ్రామాల మధ్య ఇటీవల అనేక ప్రమాదాలు జరిగాయి. ఆర్అండ్‌బీ అధికారులు మాత్రం మూల మలుపుల వద్ద హెచ్చరిక, సూచిక బోర్డులు ఏర్పాటు చేయలేదు. కొన్ని మలుపుల వద్ద మాత్రమే ఏర్పాటు చేశారు. మిగిలిన మలుపుల వద్దఏర్పాటు చేయకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. దీంతో మృతుల కుటుంబాలు రోడ్డు నపడుతున్నాయి. మద్యం సేవించడం, అతివేగంతో, నిద్రలేకుండా రోజుల తరబడిగా వాహనాలు నడపడం వల్ల నిండుప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి. పోలీసుశాఖ ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీపై అవగాహన కల్పిస్తున్నప్పటికీ ఫలితం లేదు. మరింత లోతుగా అవగాహన కల్పిస్తే రోడ్డు ప్రమాదాలు కొంత మేర తగ్గే అవకాశాలున్నాయని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఆర్అండ్‌బీ అధికారులు ప్రమాదకరమైన మలుపుల వద్ద హెచ్చరిక, సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రయాణికులు, వాహనదారులు కోరుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని కోరుతున్నారు.



హుజూరాబాద్: మండలంలోని పెద్దపాపయ్యపల్లి గ్రామంలో ఓ కాలనీలోని విద్యుత్ స్తంభం ప్రమాదకరంగా ఉంది. ఎప్పుడు నేలకొరుగుతుందోనని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదం జరగకముందే అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
పి. జనార్దన్, ఏఈ, సెల్ నంబర్: 9440811452

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9393557752, 9848408781, 8790144227

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



జమ్మికుంట: విద్యాబుద్ధులు నేర్పిన టీచర్‌ను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

జమ్మికుంట: పట్టణంలోని శ్రీసరస్వతి శిశు మందిర్ పాఠశాల 1985–86 విద్యా సంవత్సరం పదో తరగతి విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈసందర్భంగా ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ చదువుకున్న రోజుల నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ముఖ్య అతిథిగా శిశు మందిర్ వ్యవస్థాపక ప్రధాన చార్యుడు పూజారి సాంబయ్య, శ్రీవిద్యారణ్య ఆవాస గురుకుల విద్యాలయం సమితి అధ్యక్షుడు డాక్టర్ చిట్టిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి హాజరై మాట్లాడారు. పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు సేవ భావంతో దేశ సంస్కృతి, ధర్మాన్ని కాపాడేవిధంగా కృషి చేయాలన్నారు. అనంతరం చదువు నేర్పిన గురువులను సన్మానించారు. కార్యక్రమంలో విద్యాపీఠం కార్యదర్శి తేల రాజమౌళి, పాఠశాల సమితి అధ్యక్షుడులావాల రాజిరెడ్డి, కార్యదర్శి ఆకుల రాజేందర్, పంచకారిణి అధ్యక్షుడు శీలం శ్రీనివాస్, కార్యదర్శి రవీందర్ పాల్గొన్నారు.

ఇల్లందకుంట: జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1983–84 పదో తరగతి విద్యార్థులు ఆదివారం ఇల్లందకుంటలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అందరూ ఒకచోట చేరి ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకొని చదువుకున్న రోజులను గుర్తు చేసుకున్నారు. బాల్యమిత్రుల సేవా సమితి ఆధ్వర్యంలో కరోనా సమయంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించామని, మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతామన్నారు. అనంతరం బాల్యమిత్రుల సేవా సమితి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా ముకిరాల సంపత్‌రావు, కో-కన్వీనర్‌గా మంద వెంకట్‌రెడ్డి, కోశాధికారిగా గుండా సురేందర్, ఆర్గనైజర్లుగా ఎదులాపురం నరేందర్, బత్తిని సాంబయ్య, వట్టపల్లి ప్రకాశ్, వాసుదేవారెడ్డి, సలహాదారుడు గుడిమల్ల బలరాం, సహాయ సలహాదారుడిగా రావికంటి అశోక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



ఇల్లందకుంట: బాల్యమిత్రుల సేవా సమితి నూతన కార్యవర్గ సభ్యులు

పోలింగ్ బూత్ కమిటీ



నియమకపత్రం అందజేస్తున్న ఆకుల రాజేందర్

జమ్మికుంట: మండలంలోని మాచనపల్లి, పెద్దపల్లి గ్రామాల్లో బీజేపీ ఓబీసీ మోర్చాజిల్లా ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో బూత్ కమిటీ అధ్యక్షులుగా పోలసాని సంపత్‌రావు, గాండ్ల శ్రీనివాస్, వీర్ల సాంబమూర్తి, కేశిరెడ్డి రాజిరెడ్డిని నియమించారు. కార్యక్రమంలో మండల ఎన్నికల అధికారి అలుగువెల్లి సమ్మిరెడ్డి, మండల అధ్యక్షుడు సంపత్‌రావు, మాజీ జెడ్పీటీసీ డాక్టర్ శ్రీరాంశ్యామ్, ఓబీసీ మోర్చా దొంతరవేన రమేశ్, గూడురు శ్రీనివాస్‌రెడ్డి, మోహన్ రెడ్డి, బాలచందర్, మల్లేశ్, బాలరాజు, తిరుపతి, మల్లేశ్, రమేశ్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ యువజన సంఘం

గంగాధర: మండల కేంద్రంలో ఆదివారం గంగాధర డా. బీఆర్ అంబేడ్కర్ యువజన సంఘం సమావేశం నిర్వహించారు. సమావేశంలో గత కమిటీని రద్దు చేసి నూతన గంగాధర హడక్ కమిటీని ఏర్పాటు చేశారు. కన్వీనర్‌గా ద్యావ శ్రీనివాస్, కో కన్వీనర్‌గా తాళ్ల నరేశ్, లింగాల దుర్గయ్య, రోమాల రమేశ్, సముద్రాల అజయ్, చిలుముల రాజయ్య, ద్యావ సంజీవ్, తాళ్ల స్వామిని సంఘం సభ్యులు ఎన్నుకున్నారు.

ఎమ్మార్పీస్ గ్రామ కమిటీ

సైదాపూర్: మండలంలోని గొడిశాలలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి(ఎమ్మార్పీస్) గ్రామ కమిటీని ఏకగ్రీవంగా నియమించినట్టు ఎమ్మార్పీస్ జాతీయ నాయకుడు మారపెల్లి శ్రీనివాస్ ఆదివారం ప్రకటించారు. గ్రామ అధ్యక్షుడిగా మిడిదొడ్డి జనార్దన్, ప్రధాన కార్యదర్శిగా బత్తుల అశోక్, గౌరవ అధ్యక్షుడిగా మిడిదొడ్డి లింగమూర్తిని నియమించినట్టు శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు కలకోటి విద్యాసాగర్, శ్రీనివాస్, పాడిశెట్టి అంజయ్య పాల్గొన్నారు.

ఘనంగా దత్త జయంతి



తిమ్మాపూర్: దత్త జయంతిని మండలంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. మహాత్మానగర్‌లోని దత్తక్షేత్రంలో ఉదయం 8 గంటలకు పంచామృతాల అభిషేకం, 11 గంటలకు శ్రీదత్త హవనం, మధ్యాహ్నం 1:30 గంటలకు సామూహిక అన్నప్రసాద వితరణ చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకుడు కుర్రి సత్యనారాయణయోగి, ఆలయ ఉపాధ్యక్షుడు ఇనుకొండ నాగేశ్వర్‌రెడ్డి, కేతిరెడ్డి అంజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి మడుపు శ్రీనివాస్‌రెడ్డి, కోశాధికారి పెండ్యాల కొండారెడ్డి, సంయుక్త కార్యదర్శి గాదె వెంకటపతి పటేల్, సంయుక్త కార్యదర్శి గుంటుకు కనకయ్య, బంధం శ్రీనివాస్, గూడ కమలాకర్, భోగా అంజలి, గుండేటి చంద్రకళ, దీకొండ వనజ, ముఖ్య సలహాదారులు మల్లికార్జున్‌దేవ్, ఆలయ ప్రధాన అర్చకులు తిరునగరి చక్రధరస్వామి, తిరునగరి వాసుదేవ్ కుమార్ పాల్గొన్నారు.

నేటి నుంచి ధనుర్మాస ఉత్సవాలు

జమ్మికుంట: పట్టణంలోని శ్రీవెంకటాద్రినగర్ శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో డిసెంబర్ 16 నుంచి జనవరి 13వ తేదీ వరకు శ్రీగోదారంగనాథ స్వామి ధనుర్మాస మహోత్సవాలు ప్రారంభమవుతున్నాయని ఆలయ కమిటీ వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ ముక్కా జితేంద్రగుప్తా ఆదివారం తెలిపారు. 16న ధనుర్మాస వ్రత కార్యక్రమాలు ఆరంభం, జనవరి 1న దీపోత్సవం, లక్ష తులసి అర్చన, 10న వైకుంఠ ఏకాదశి(ఉత్తర ద్వారా దర్శనం), 11న కూడారై గంగళ మహోత్సవం, 13న శ్రీగోదాదేవి రంగనాథుల కల్యాణ మహోత్సవం నిర్వహించనున్నామని వివరించారు.

గోపాల్‌రావుపేటలో మహా పడిపూజ



మహా పడిపూజ నిర్వహిస్తున్న గురుస్వామి

రామడుగు: మండలంలోని గోపాల్‌రావుపేట గ్రామంలో ఆదివారం అయ్యప్పస్వామి దేవాలయం అర్చకుడు డింగిరి రమణాచార్యుడి నివాసంలో మహాపడి పూజ అంగరంగ వైభవంగా జరిగింది. వేడుకలను గురుస్వామి తోట శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా స్వామివారికి పంచామృతాలతో అభిషేకం, తదితర కార్యక్రమాలు చేశారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

మానకొండూర్: మండలంలోని పోచంపల్లి మోడల్ స్కూల్, మానకొండూర్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు రిషిక, మనీషా, ఆదిలక్ష్మి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఆదివారం కరీంనగర్‌లో జరిగిన గణిత ప్రతిభా పోటీల్లో విద్యార్థులు ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపియ్యారు. ఎంఈవో మధుసుదనాచారి, ప్రిన్సిపాల్ పద్మశ్రీ, హెచ్ఎంలు, టీచర్లు విద్యార్థులను అభినందించారు.

ట్రాఫిక్ నియంత్రణ చర్యలు తీసుకోవాలి

గంగాధర: మండలంలోని మధురానగర్ ప్రధాన చౌరస్తా వద్ద ట్రాఫిక్ సమస్యతో ప్రజలు నిత్యం ఇబ్బందిపడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని, ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని కరీంనగర్ సీపీ అభిషేక్ మహంతితో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదివారం ఫోన్‌లో మాట్లాడారు. ట్రాఫిక్ నియంత్రణ లేకపోవడంతో నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని సీపీ దృష్టికి తీసుకెళ్లారు. దీనికి సీపీ సానుకూలంగా స్పందించి ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకుంటామన్నారని తెలిపారు. ఆర్టీసీ బస్సులు ప్రధాన చౌరస్తాలో నిలపకుండా చూడాలని డిపో మేనేజర్‌తో ఎమ్మెల్యే మాట్లాడగా చర్యలు తీసుకుంటామని మేనేజర్ తెలిపారని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

నిరాహార దీక్ష విజయవంతం చేయాలి

హుజూరాబాద్: స్థానిక సంస్థల్లో 42 శాతం వాటా పెంచాకే ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ సోమవారం పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద నిర్వహించే నిరాహార దీక్షను బీసీలు విజయవంతం చేయాలని బీసీ ఆజాదీ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ పంజాల రేవంత్ ఆదివారం ప్రకటనలో కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీల్లో ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు న్యాయం చేయాలన్నారు. దీక్షకు బీసీలందరూ తరలిరావాలన్నారు.

వైద్య శిబిరానికి స్పందన

వీణవంక: మండలంలోని మల్లారెడ్డిపల్లి గ్రామంలో ఎంఎన్ఆర్ ఆసుపత్రి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈసందర్భంగా ఎస్సై తోట తిరుపతి శిబిరానికి హాజరై మాట్లాడారు. చెడు అలవాట్లకు యువత దూరంగా ఉండాలని, గంజాయి, డ్రగ్స్ వంటి వాటిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎల్లారెడ్డి, పల్లెర్ల కిరణ్, వైద్యులు పాల్గొన్నారు.

వృత్తి కళాకారులకు పెన్షన్ ఇవ్వాలి

సైదాపూర్: కవులు, కళాకారులను ఆదుకున్నట్టే వృత్తి కళాకారులకు ప్రభుత్వం పెన్షన్ ఇచ్చి ఆదుకోవాలని సైదాపూర్ మాజీ ఎంపీపీ పాడిశెట్టి వెంకట్రాజం అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో మాట్లాడారు. ప్రత్యేక రాష్ట్రం కావాలని కవులు, కళాకారుల కృషి మరువలేనిది, పదేండ్ల తర్వాత ప్రజాపాలనలో వారికి సరైన న్యాయం జరుగుతుందన్నారు. ఎలాంటి ఆస్తులు, ఇతర వృత్తులు, ఉపాధి, ఉద్యోగాలు లేని వృత్తి కళాకారులను ప్రభుత్వం గుర్తించి వారికి పెన్షన్లు మంజూరు చేయాలని కోరారు. సింధు భాగవతులు, బీరప్ప కళాకారులు మండలాలు, జిల్లాలు సంచారం చేస్తూ, వారి పూర్వీకుల నుంచి నేటి వరకు కళను ప్రదర్శిస్తున్నారు. వృద్ధ కళాకారుల పేరుతో జిల్లాలో వేల మంది కళాకారులు కాకున్నా బోగస్ పెన్షన్లు తీసుకుంటున్నారని, అలాంటివి తొలగించి, నిజమైన కళాకారులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. వివిధ రకాల పెన్షన్లు అధికంగా అనర్హులకే అందుతున్నాయని, అధికారులతో విచారణ చేయించి బోగసు పెన్షన్లు ఏరివేయాలన్నారు. అర్హులకే పెన్షన్లు ఇస్తే రూ.కోట్ల ప్రజాధనం వృథా కాకుండా పేదలకు న్యాయం జరుగుతుందన్నారు.



మాట్లాడుతున్న ఆర్టీసీ రిటైర్డ్ కార్మికులు

ఆర్టీసీ రిటైర్డ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

హుజూరాబాద్: సమస్యలు పరిష్కరించాలని ఆర్టీసీ రిటైర్డ్ కార్మికుల సంఘం నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం పట్టణంలోని హైస్కూల్ క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. రిటైర్డ్ ఆర్టీసీ కార్మికుల నష్టాలు, ఆఫీసులో జరుగుతున్న అవకతవకలను వివరించారు. హయ్యర్ ఫించన్ ఇంకా అమలు కావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. రిటైర్డ్ కార్మికులకు అందాల్సిన బెనిఫిట్స్ అమలు కావడం లేదని, న్యాయపరమైన హామీలను వెంటనే నెరవేర్చాలన్నారు. సమావేశంలో రిటైర్డ్ కార్మిక సంఘం నాయకులు సంపత్ కుమార్, కనకయ్య, పాండారి మార్త రవీందర్, వేల్పుల ప్రభాకర్, నరసయ్య, ప్రభాకర్‌రెడ్డి, మొగులయ్య, స్వామి, కనకయ్య తదితరులున్నారు.

రిజర్వేషన్లతోనే మాదిగల అభివృద్ధి సాధ్యం

హుజూరాబాద్: ఎస్సీ రిజర్వేషన్‌ను అడ్డుకుంటున్న మాలలను బహిష్కరిస్తామని మాదిగల ఐక్యవేదిక నాయకులు హెచ్చరించారు. పట్టణంలోని మధువని గార్డెన్స్‌లో ఆదివారం ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు రుద్రారపు రామచంద్రం అధ్యక్షతన మాదిగల ఐక్య వేదిక రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, టీపీసీసీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇన్‌చార్జి తిప్పారపు సంపత్ మాట్లాడారు. రిజర్వేషన్ల ద్వారానే మాదిగల అభివృద్ధి సాధ్యమని, మాదిగలు పార్టీలకతీతంగా గెలిపించుకునేందుకు కృషి చేయాలన్నారు. సమావేశంలో నాయకులు శ్రీనివాస్, శిరీష, రత్నం తదితరులున్నారు.

ఇద్దరిపై కేసు

జమ్మికుంట: ప్లాట్ అమ్మి అడ్వాన్స్ తీసుకొని రిజిస్ట్రేషన్ చేయకుండా తిప్పించుకుంటున్న ఇద్దరిపై ఆదివారం చీటింగ్ కేసు నమోదు చేశామని టౌన్ సీఐ వరగంటి రవి తెలిపారు. పట్టణానికి చెందిన సట్ల చిరంజీవికి పట్టణంలో నివాసం ఉంటున్న తండ్రికొడుకులు సదానందచారి, సురేశ్ సాయినగర్‌లో 70 గజాల ప్లాట్‌ను రూ.18 లక్షలకు అమ్మకానికి నిర్ణయించారు. అడ్వాన్స్‌గా రూ.పదిలక్షలు తీసుకొని, మిగితా డబ్బులు తీసుకోకుండా, ప్లాట్ రిజిస్ట్రేషన్ చేయకుండా తిప్పించుకుంటున్నారు. బాధితుడి ఫిర్యాదుతో ఇద్దరిపై కేసు నమోదు చేశామని సీఐ వివరించారు.

వీబీఆర్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్



విజేతలకు బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు

కరీంనగర్‌స్పోర్ట్స్: నగరంలోని భగత్‌నగర్ విఘ్నేశ్వరకాలనీలో ఆదివారం ప్రముఖ బ్యాడ్మింటన్ వెటరన్ క్రీడాకారులు భగవాన్‌రెడ్డి ఆధ్వర్యంలో వీబీఆర్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ నిర్వహించారు. అనంతరం పోటీల్లో విజేతలకు ట్రోఫీలు అందజేశారు. కార్యక్రమంలో వెంకటయ్య, విష్ణుప్రసాద్, మట్ట ప్రభాకర్‌రెడ్డి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

కేన్సర్‌ను ముందుగా గుర్తిస్తే రక్షణ పొందొచ్చు



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

కరీంనగర్‌టౌన్: కేన్సర్‌ను ముందస్తుగా గుర్తిస్తే రక్షణ పొందవచ్చని కార్పొరేటర్ కంసాల శ్రీనివాస్ అన్నారు. ఒమేగా సుశ్రుత క్యాన్సర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో నగరంలోని కిసాన్‌నగర్‌లో ఆదివారం నిర్వహించిన క్యాన్సర్ వ్యాధిపై అవగాహన సదస్సు, ఉచిత వైద్యశిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. రోగం వచ్చినప్పుడే ఆస్పత్రికి వెళ్లాలనే మూస పద్ధతిని వదిలేసి మూడు నాలుగు నెలలకోసారి రక్త పరీక్షలు, వైద్య పరీక్షలు చేసుకుంటూ ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దీప్తి, అవినాష్, రాజేందర్, భవానీ, శోభన తదితరులు పాల్గొన్నారు.

బోర్డులు ఏర్పాటు

కరీంనగర్ కార్పొరేషన్: నగరపాలక సంస్థ 10వ డివిజన్ పరిధిలోని హనుమాన్‌నగర్‌లో రోడ్ నంబర్లను సూచించే బోర్డులను కాలనీవాసులు ఏర్పాటు చేసుకున్నారు. రోడ్ నం.1లో రెండు వైపులా ఏర్పాటు చేసిన బోర్డులను ఆదివారం కార్పొరేటర్ కాసర్ల ఆనంద్ ప్రారంభించారు. కాలనీ వాసి పెరుక నర్సయ్య సొంత ఖర్చులతో ఈ బోర్డులు ఏర్పాటు చేశారు. మాజీ కార్పొరేటర్ జక్కని ఉమాపతి, కాలనీ అధ్యక్షుడు బండ అనంతరెడ్డి, కార్యదర్శి బైరెడ్డి మధుసూదన్‌రెడ్డి, కాలనీవాసులు నర్సింహారెడ్డి, బాల్‌రెడ్డి, ఈశ్వరయ్య, గంప రమేశ్, వీరేశం, హనుమాండ్లు, లక్ష్మయ్య పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

కరీంనగర్‌టౌన్: నగరంలోని ఆరెపల్లి సీతారాంపూర్ బస్తీలో గల శ్రీరాజరాజేశ్వరకాలనీలో ఆదివారం మాధవ సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్లు చక్రవర్తుల రమణాచారి, ఎల్.రవికాంత్, శేష శైలజలు 115 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఆరోగ్య సూచనలు, పరిశుభ్రతపై వివరించారు. శిబిరంలో మాధవ సేవా సమితి అధ్యక్షుడు ఎల్లంకి హనుమంతరావు, కార్యదర్శి గుర్రాల మహేశ్వర్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శి కామారపు ప్రసాద్, సమితి సభ్యులు, విభాగ్ సహ వ్యవస్థ ప్రముఖ్ మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.